క్లుప్తంగా

నేడు పెద్దగట్టు జాతరకు ఈటల రాజేందర్ రాక

సూర్యాపేట టౌన్ : తెలంగాణలోనే రెండో అతిపెద్ద పండుగగా పేరుగాంచిన శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం హాజరవుతున్నట్లు ఓయూ జేఏసీ నేత జటంగి సురేష్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లింగమంతుల స్వామిని దర్శనం చేసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈటల అభిమానులు, బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

నాగారం : నాగారం మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మాజీ సింగిల్ విండో చైర్మన్ గుంటకండ్ల ముకుందారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నాగారం మండలం ఏర్పడి 8ఏళ్లు గడిచినా నేటి వరకు గ్రంథాలయం లేకపోవడంతో యువకులు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో గ్రంథాలయం ఉన్నట్లయితే చుట్టు పక్కల గ్రామాలకు చెందిన యువత ఉద్యోగ పరీక్షలకు సంసిద్ధం అవుతారని తెలిపారు.

న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడికి నివాళి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు వల్లాల సోమయ్య 21వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం రాత్రి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ నాయకుడు పోలెబోయిన లింగయ్య, గ్రామకార్యదర్శి వడకాల బయ్యన్న, పోలెబోయిన మధుకర్, వల్లాల సత్యనారాయణ, నోముల సైదులు, సురేష్, సోమన్న, జోగమ్మ, కుటుంబీకులు మమత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

భవన ప్రారంభోత్సవానికి తరలిరావాలి



తిరుమలగిరిలో నూతనంగా నిర్మించిన పెన్షనర్స్ భవనం

భానుపురి : తిరుమలగిరిలో సోమవారం పెన్షనర్ల భవన్ ప్రారంభోత్సవానికి పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంబాబు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు సీతారామయ్య హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.


నేడు పెన్షనర్స్ భవనం ప్రారంభం

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పెన్షనర్స్ భవనాన్ని సోమవారం ప్రారంభిస్తున్నట్లు తిరుమలగిరి మండల అధ్యక్షుడు గొట్టిపర్తి సుదర్శన్‌రావు, ప్రధాన కార్యదర్శి బన్వరి నర్సయ్య తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు, దాతల సహకారంతో రూ.50 లక్షలతో ఈ నూతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షుడు గుంతకండ్ల దామోదర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఆత్మకూర్(ఎస్) : అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని మక్తా కొత్తగూడెం నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న బోల్క రామకృష్ణ, వంగాల మహేష్ ట్రాక్టర్లను ఆదివారం సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సంత్ సేవాలాల్ మహారాజ్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

నడిగూడెం : నడిగూడెం మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట తండాలో ఆదివారం శ్రీశ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాము నాయక్, శ్రీను, బద్రు, మాదర్, కోట్యా, గోపి, నాగు, బాబు, లింగా, శ్రీధర్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

గట్టు జాతర షురూ



దురాజ్‌పల్లి పెద్దగట్టు ఆలయం వద్దకు బోనాలతో వస్తున్న భక్తులు



ఆలయం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు



భేరీల చప్పుళ్లు, నృత్యాలతో భక్తులు



కేసారంలో దేవరపెట్టె కదిలించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

పండుగలు సంస్కృతిని తెలియజేస్తాయి

తిరుమలగిరి : గ్రామీణ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తాయని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. ఆదివారం అనంతారం గ్రామంలో శ్రీకంఠ మహేశ్వర స్వామి, సురమాంబదేవి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి నర్సింహులు గౌడ్, అభిషేక్‌రెడ్డి, సుంకరి జనార్దన్, శాగంటి రాములు, బాబు, రాములు, వెంకన్న పాల్గొన్నారు.



కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

సూర్యక్షేత్రంలో సౌరహోమం, ప్రత్యేక పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం లోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయ సమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్య క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకులు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, ఇంద్రారెడ్డి, అర్చకులు భీంపాండే, శ్రీరాంపాండే, అంకిత్ పాండే, భక్తులు పాల్గొన్నారు.

యాదవులకు భేరీలు అందజేత



దోసపహాడ్‌లో యాదవులకు అందజేసిన భేరీలు

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామ యాదవ కులస్తులకు మాజీ మంత్రి, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు పీసీసీ సభ్యుడు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావుల ఆధ్వర్యంలో ఆదివారం భేరీలు, గజ్జెల లాగులు, కాలు గజ్జెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సద్దల నగేష్, కొండేటి భిక్షంరెడ్డి, మల్లేపల్లి వెంకటేశ్వర్లు, గద్దల నాగరాజు, రాంబాబు, శ్రీనివాసరెడ్డి, సింగం వెంకన్న, వీరలింగం, శంకర్, జానయ్య, వెంకన్న, చెన్ను వెంకట్‌రెడ్డి, నవీన్, లింగరాజు, ముచ్చయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న గ్రామస్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరి ధిలోని కుంచమర్తి గ్రామంలో సూర్యాపేట లయన్స్‌క్లబ్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వా రికి మందులు అందజేశారు. అలాగే అవసరమైనవారికి కంటి ఆపరేషన్‌లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యాధికారి డాక్టర్ ఎద్దు రాకేష్, పంచాయతీ కార్యదర్శి పాక లింగయ్య, నిర్వాహకుడు బానాల వీరేంద్రచారి, సిబ్బంది చిలకల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శ్రీలక్ష్మీతిరుపతమ్మ జాతర



పూజల్లో పాల్గొన్న భక్తులు



శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వాములకు పూజలు చేస్తున్న వట్టె జానయ్య యాదవ్



చీదెళ్లలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దేవాలయ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య జాతర ఆదివారం ఐదో రోజు కొనసాగింది. జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవతామూర్తులను దర్శించుకొని పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా రామన్నగూడెం, చిన సీతారాంతండా గ్రామాల్లో దేవతామూర్తుల విగ్రహాలకు ట్రాక్టర్‌లో ఊరేగింపు నిర్వహించారు. రాత్రి దేవాలయం వద్ద డ్యాన్స్ బేబీ డ్యాన్స్, జబర్దస్త్ టీమ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, రాజీవ్‌గాంధీ, గోవిందు, పిచ్చయ్య, సైదులు, కీర్తి వెంకట్రావుగౌడ్, చింత రాంబాబు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకొని మానసిక ప్రశాంతత పొందాలని బీసీ ఉద్యమనేత వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం చీదెళ్లలో శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, ఆవుల అంజయ్య యాదవ్, జూలకంటి రాజశేఖర్‌రెడ్డి, జాల నాగరాజు, కోటేష్, సైదులు, కనకయ్య, మల్లయ్య, కుంభం వెంకన్న, మీర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

చీదెళ్లలో శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వాముల జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ మహిళా కబడ్డీ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైజాగ్ జట్టు, ద్వితీయ బహుమతి నల్లగొండ, తృతీయ, చతుర్థ బహుమతి ఖమ్మం, సూర్యాపేట, పంచమ బహుమతి హైదరాబాద్, కన్సోలేషన్ బహుమతి వరంగల్ జట్లు గెలుచుకున్నాయి. గెలుపొందిన విజేతలకు దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాజీవ్‌గాంధీ, కీర్తి వెంకట్రావుగౌడ్, నలబోలు లింగారెడ్డి, వెన్న గోపిరెడ్డి, దేశగాని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చక్రతీర్థ స్నానం, పూర్ణాహుతి



చక్రతీర్థ స్నానం చేయిస్తున్న అర్చకులు



పూజలు చేస్తున్న భాస్కర్‌శర్మ, నిర్వాహకులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చక్రతీర్థ స్నానం, పూర్ణాహుతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. నిత్యారాధనల అనంతరం పారాయణీకులచే చతుర్వేద పారాయణం, యాజ్ఞికులచే నిత్యహవనం, మూల మంత్ర, ముక్తి మంత్ర జపం జరిపారు. అనంతరం దేవాలయ ఆవరణలో చక్రతీర్థ స్నానం నిర్వహించారు. ముందుగా శ్రీ చక్ర ఆళ్వారుడిని అలంకరించి, ప్రత్యేక పల్లకిపై అధిష్ఠింపజేసి పూజలు చేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, ఆలయ అర్చకుడు రాంబాబుఅయ్యంగార్, యాజ్ఞికస్వామి గుడిపూడి మాధవచార్యులు, అర్చకులు పవన్‌కుమార్, యోగానందదీక్షిత్, నర్సింహదీక్షిత్, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, ధర్మకర్తలు పాల్గొన్నారు.

దేవాదాయశాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ సందర్శన

శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని ఆదివారం దేవాదాయశాఖ నల్లగొండ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ కె.భాస్కర్‌శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అధికారులను ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, బైరబోయిన మహారాజు, సైదులు, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, ధర్మకర్త రాగి అనిల్, పీడీ పి.మల్లేష్, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, యోగానందదీక్షితులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

19 నుంచి కబడ్డీ క్రీడోత్సవాలు

అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 21 వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ టూ ఆల్ బాలుర కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహించనున్నట్లు చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 18న సాయంత్రం 5 గంటల వరకు మొదట నమోదు చేసుకున్న 14 టీంలకు మాత్రమే కబడ్డీ ఆడే అవకాశం ఉందని చెప్పారు. ప్రతిరోజు దేవాలయ ఆవరణలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి 8074373955, 8897638947, 9866813424 సెల్ నంబర్లలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రథమ బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.15వేలు, చతుర్థ బహుమతి రూ.10వేల చొప్పున ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి వీరేష్, చిప్పలపల్లి నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ కడియం ఇందిరాపరమేశ్వర్ దంపతులు ఆదివారం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.10,000 ఆర్థికసాయం అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన అనంతుల సంతోష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో బాధితుడిని పరామర్శించి, రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, కడియం శ్యాంప్రసాద్, అనంతుల వెంకటయ్య, కన్నెబోయిన భిక్షం, చిప్పలపల్లి సోమయ్య, అంజయ్య, గద్దల సైదులు, వెంకన్న, సల్మాన్, యాదగిరి, ఎర్ర నాగరాజు, పరశురాములు, గిరి, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కడియం పరమేశ్వర్



నాగారంలో మృతుడు వీరేష్ కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి వీరేష్ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి రూ.10,000 ఆర్థికసాయం పంపించగా స్థానిక బీఆర్ఎస్ నాయకుడు గుండగాని అంబయ్యగౌడ్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూరం వెంకన్న, చిప్పలపల్లి సోమయ్య, చిప్పలపల్లి రాములు, చిప్పలపల్లి చిరంజీవి, కన్నెబోయిన అంజయ్య, చిప్పలపల్లి ఎల్లయ్య, మల్లేష్, కుంభం వెంకటేష్, బాలమ్మ, బాలస్వామి, వెంకన్న, క్రాంతి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణం ఆపాలి



తిరుమలగిరిలో ఫ్లైఓవర్ నిర్మాణం పనులను అడ్డుకుంటున్న ఇంటి యజమానులు

తిరుమలగిరి : తిరుమలగిరి క్రాస్ రోడ్డులో మోత్కూరు, తొర్రూరు 930పీ జాతీయ రహదారిపై చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టవద్దని ఇళ్ల యజమానులు ఆదివారం నిర్మాణం పనులను అడ్డుకున్నారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టడం వల్ల వందలాది మంది ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణం చేపడితే రోడ్డుకు అడ్డు గోడ కట్టినట్లవుతుందని తెలిపారు. అవసరమైతే చౌరస్తా వెడల్పు చేయాలని, ఫ్లైఓవర్ చేపట్టవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కడెం లింగయ్య, బత్తుల శ్రీను, కందుకూరి ప్రవీణ్, గజ్జెల శంకర్, మల్లేష్, కృష్ణ, కడెం మల్లయ్య, ప్రవీణ్, రాజేశ్వర్, జగదీశ్వర్, బాబా శ్రీహరి, రామ్మూర్తి గౌడ్ పాల్గొన్నారు.

న్యాయ సేవాధికార సంస్థ సేవలు ఉపయోగించుకోవాలి



న్యాయ సేవలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. శ్రీవాణి

చివ్వెంల : న్యాయ సేవాధికార సంస్థ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ సూర్యాపేట జిల్లా కార్యదర్శి పి. శ్రీవాణి అన్నారు. ఆదివారం చివ్వెంల మండల పరిధిలోని దురాజ్‌పల్లి జాతరలో న్యాయ సేవలపై ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కోర్టు కేసుల్లో మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారమయ్యే కేసుల్ని వెంటనే పరిష్కరించుకోవాలని, లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు, బాలికలకు న్యాయపరమైన సలహాలు, సూచనలు డీఎల్ఎస్ఏ ద్వారా అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్డీఓ వేణుమాధవ్, డిఫెన్స్ కౌన్సిల్స్ బొల్లెద్దు వెంకటరత్నం, బట్టిపల్లి ప్రవీణ్‌కుమార్, పారా వలంటీర్లు జంపాల వెంకటేశ్వర్లు, వెంకన్న, సిద్దోజు కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లు.. ప్రజల పాట్లు

తుంగతుర్తి : మండల కేంద్రంలో నాసిరకం నిర్మాణంతో రోడ్డు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. గతంలో కురిసిన వర్షాలకు రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. ఆర్అండ్‌బీ అధికారులు ఇటీవల మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేశారు. కానీ మండల కేంద్రంలో కోర్టు, బస్టాండ్ ఎదుట ఉన్న మెయిన్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను మరమ్మతు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో వాహనదారులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డును మరమ్మతు చేయించాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.

కంకర పోసి వదిలేశారు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్ రెండు నెలల క్రితం కంకర పోసి పనులు పూర్తి చేయకపోవడంతో కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కంకర వల్ల వాహనదారులు జారి కిందపడి గాయాలపాలవుతున్నారు. ఈ వీధులలోనే పాఠశాలలు ఉండటంతో విద్యార్థులు కనీసం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



తిరుమలగిరి : ఏడవ వార్డులో కంకర తేలిన రోడ్డు



తుంగతుర్తిలోని కోర్టు ఎదుట దెబ్బతిన్న రోడ్డు



తుంగతుర్తిలోని బస్టాండ్ ఎదుట..

సౌకర్యాల కల్పనకు కృషి

కోదాడ : కోదాడ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహిస్తున్న సంతలో రైతులకు, వ్యాపారులకు తగిన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహిస్తున్న పశువుల సంతను ఆమె పరిశీలించి రైతులు, వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొందరు సంత గేటు వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, బయట పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని ఆమెకు ఫిర్యాదు చేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆమె వెంట మార్కెట్ కార్యదర్శి రాహుల్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మార్కెట్ చైర్‌పర్సన్ తిరుపతమ్మ

ఎద్దుల పందేలు ప్రారంభం

కోదాడరూరల్ : నల్లబండగూడెంలో జరుగుతున్న చిన్నగట్టు జాతర సందర్భంగా నిర్వహిస్తున్న పాలపండ్ల ఎద్దుల పందేలను ఆదివారం టీపీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కోదాడ ప్రాంతంలో ఎద్దుల పందేలను ప్రారంభించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో యరమల బెంజిమెన్, క్రాంతికుమార్, మాగంటి ముత్తయ్య, శరభేశ్వరరావు, రంగారావు, ప్రతాప్, కనగాల నాగేశ్వరరావు, కునుగుంట్ల రవికుమార్ పాల్గొన్నారు.